వెలుగునివ్వని హైమాస్ట్ లైట్లు

నిరుపయోగంగా హైమాస్ట్ లైట్లు

కాసిపేట, సెప్టెంబర్ 3 : బెల్లంపల్లి మండలం సోమగూడెంలోని హైమాస్ట్ లైట్లు మరమ్మతులకు నోచకోక నిరుపయోగంగా మారుతున్నాయి. ఇన్నేళ్లు వెలుగులు నింపిన దీపాలు.. నిర్వహణ లేక వెలుగు కోల్పోతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో హైమా స్ట్ లైట్లు ఏర్పాటు చేయగా, గ్రామాలు వెలుగులతో కళకళలాడేవి. గతంలో పెట్టినవే పని చేస్తున్నాయని, పాడైపోతే రిపేరు చేయడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమగూడెంలో చాలా వరకు లైట్ల పరిస్థితి ఇలాగే ఉందని పేర్కొంటున్నారు. దీంతో పాటు ప్రధాన విద్యుత్ స్తంభాలకు ఉన్న తీగలు ఒకదాని కొకటి కలిసి ఉండడంతో పవర్ ట్రిప్ అవుతున్నదని తెలిపారు. అధికారులు స్పందించి హైమాస్ట్ లేట్లకు మరమ్మతులు చేయాలని, విద్యుత్ తీగల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

సాయం చేసేందుకు వెళ్తే దాడిచేస్తారా..?

మాట్లాడుతున్న రేవెల్లి మహేశ్

చెన్నూర్, సెప్టెంబర్ 3: ఖమ్మంలో వరద బాధితులకు సాయం చేసేందుకు వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలు దాడులు చేస్తారా? అన్ని చెన్నూర్ పట్టణ కౌన్సిలర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి రేవెల్లి మహేశ్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. వరద బాధితులను పరమార్శించి, వారికి తగిన సాయం చేసేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్‌రెడ్డి, ఇతర మాజీ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. వరద బాధితుల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు అక్కాసుతోనే దాడులు చేశారని ఆరోపించారు.

రూం టూ రీడ్‌తో పుస్తక పఠనంపై ఆసక్తి

తాండూర్, సెప్టెంబర్ 3 : విద్యార్థులకు ప్రాథమిక దశలోనే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచి, స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దేందుకే రూం టూ రీడ్ కార్యక్రమం ఉపయోగపడుతుందని కాసిపేట ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, రూం టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు శ్రీనివాసచారి అన్నారు. రూం టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే రీడింగ్ క్యాంపెయినింగ్‌లో భాగంగా మంగళవారం కాసిపేట పాఠశాలలో 11 నుంచి 11:30 వరకు పిల్లలు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీతో పుస్తక పఠనం చేయించారు. ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు, రూమ్ టూ రీడ్ సభ్యులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 3 : కిష్టంపేట, ఎల్లక్కపేటలో సంచార గ్రంథాలయాన్ని ప్రదర్శించారు. ఇన్‌చార్జి రాఘవులు, సీఆర్పీలు రాజ్‌కుమార్, పుష్పాల ప్రవీన్‌కుమార్, రాజ్ నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 31 : కాగజ్‌నగర్ మండలం బారెగూడలో మండల నోడల్ ఆఫీసర్, బారెగూడ స్పెషల్ ఆఫీషర్ జే దేవాజీ మొబైల్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూం టూ రీడ్ ప్రొగ్రాం కో–ఆర్డినేటర్ పద్మశ్రీ, బారెగూడ గ్రామస్తులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలి

హాజీపూర్, సెప్టెంబర్ 3 : రాష్ట్రంలో బీసీ కులగణను చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచి, ఏ బీ సీ డీ గ్రూపులుగా వర్గీకరించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పోరాట సమితి ఆధ్వర్వంలో వినతి పత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, అక్కల రమేశ్, శాఖపురి బీమ్‌సేన్, అంకం సతీశ్, బూర మల్లేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

తాండూర్, సెప్టెంబర్ 3 : మండలంలోని బోయపల్లి అండర్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన మాసాడి సరోజ (45) మృతిచెందినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. బోయపల్లి శివారులోని రైతు వేదికలో భూమికి సంబంధించిన జిరాక్స్ కాపీలను అందించేందుకు మాసాడి సరోజ తన కొడుకుతో కలిసి బైక్‌పై బయల్దేరారు. సరోజ ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడింది తీవ్రగాయాలవగా బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలలోని ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా, మార్గమధ్యంలో మృతిచెందింది. భర్త సత్యనారాయణ తాండూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. సరోజ కూతురు అంజలి ఉన్నత చదువుల నిమిత్తం అమెరికాలో ఉంటున్నది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులను ఆక్రమిస్తే చర్యలు

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 3 : చెరువులను ఆక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఇరిగేషన్ డీఈ కుమార్ హెచ్చరించారు. ఇటిక్యాల లక్షెట్టిపేట చెరువులో కొందరు మొరం పోసి ఆక్రమిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎస్ఐ సతీశ్, మున్సిపల్ కమిషనర్‌కల్లెడ వెంకటేశ్‌తో కలిసి సందర్శించారు. ప్రభుత్వం చెరువుల విషయంలో సీరియస్‌గా ఉందన్నారు. సర్వేనంబర్ 333లో ఉన్న చెరువు విస్తీర్ణం సుమారు 43 ఎకరాలు ఉందని, లక్షెట్టిపేట సర్వే నంబర్ 9లో ఉన్న చెరువు 23ఎకరాల విస్తీర్ణంలో ఉందని వెల్లడించారు. పరిసరాల్లో భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు ఫిర్యాదు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జేసీబీతో స్ట్రెంచ్ వేసినట్లు, అలాగే అక్రమంగా పోసిన మొరాన్ని స్థానిక మున్సిపాలిటీకి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఎఫ్‌టీఎల్ బౌండ్రీలను ఏర్పాటు చేయగా, చెరువు విస్తీర్ణం సుమారు వంద ఎకరాల వరకు ఉంటుందని, ఎఫ్‌టీఎల్ బౌండ్రీ దాటిన తర్వాత 30 మీటర్ల వరకు బఫర్‌జోన్‌గా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇరిగేషన్ ఏఈ గౌతం, సర్వేయర్ సదయ్య తదితరులున్నారు.

బొగ్గు ఉత్పత్తిపై వర్ష ప్రభావం

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 3 : ఎడతెరిపి లేని వర్షాలు, గనుల్లో కొత్త మిషన్ల బిగింపు పనుల ఆలస్యంతో శ్రీరాంపూర్ ఏరియాలోని ఓపెన్‌కాస్టులు, అండర్‌గ్రౌండ్ గనుల్లో బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం చూపినటుల ఏరియా ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్ తెలిపారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం వివరాలను వెల్లడించారు. ఆగస్టులో 4,54,900 టన్నులకు 2,68,817 టన్నుల (59 శాతం) ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 25,15,500 టన్నులకుగాను 18,35,784 టన్నులు(73 శాతం) సాధించినట్లు వివరించారు. ఎస్ వోటూ జీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఐఈడీ డీజీఎం చిరంజీవులు, సీనియర్ పీవో కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్ల ఆక్రమణ అవాస్తవం..

సింగరేణి క్వార్టర్లను ఉద్యోగులు ఆక్రమించలేదని, ఇటీవల వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు అవాస్తవమని ఇన్‌చార్జి జీఎం స్పష్టం చేశారు. సంస్థ కేటాయించిన క్వార్టర్లలోనే ఉద్యోగులు నివసిస్తున్నారని, ఇటీవల నిర్వహించిన క్వార్టర్ కౌన్సెలింగ్‌లో అధికారులు, ఉద్యోగులు బెటర్మెంట్ క్వార్టర్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మరమ్మతులు పూర్తికాకపోవడంతో వాటిని సంస్థకు అప్పగించలేదన్నారు. దీంతో వారి పేరు మీద రెండు క్వార్టర్లు కనిపిస్తుంటాయని, మరమ్మతులు పూర్తయిన వెంటనే పాత క్వార్టర్లను అప్పగిస్తారని చెప్పారు.

నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి..

శ్రీరాంపూర్ ఏరియాకు సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జీఎం శ్రీనివాస్ సూచించారు. బొగ్గు ఉత్పత్తి, రక్షణ, తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏజెంట్లు గోపాల్‌సింగ్, శ్రీధర్, రాముడు, ఇందారం ఓసీపీ పీవో ఏ వీ రెడ్డి, ఆనంద్‌కుమార్, ఏరియా ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, రక్షణాధికారి శ్రీధర్ రావు, డీవైసీఎంవో రమేశ్‌బాబు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

వర్షం.. అపార నష్టం

- పంట పొలాల్లో ఇసుక మేటలు
- కొన్ని చోట్ల చేలలోనే వరద
- ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తీవ్ర నష్టం సంభవించింది. అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. పంట చేలలో ఇసుక మేటలు వేయగా, కొన్ని చోట్ల పొలాల్లోనే వరద నిలిచింది. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. అలాగే కొన్ని గ్రామాల్లో ఇళ్లు కూలిపోయాయి. వాగులు, వంకలు ఉప్పొంగాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ ఉగ్రరూపం దాల్చాయి. ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, నాయకులు పర్యటించారు.

కోటపల్లి : ఎర్రాయిపేట సమీపంలో గోదావరి ప్రవాహం

కోటపల్లి, సెప్టెంబర్ 3 : ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో గోదావరి, ప్రాణహిత ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎల్లంపల్లి గేట్లు ఎత్తివేయడంతో గోదావరి, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత ఉగ్రరూపం దాల్చాయి. కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమంతో ప్రవాహం పెరిగింది. ఎర్రాయిపేటలో మహేష్‌కు చెందిన రెండు నాటు పడవలు కొట్టుకుపోయాయి. అధికారులు పరిహారం చెల్లించి, ఆదుకోవాలని కోరుతున్నాడు.

జైనూర్, సెప్టెంబర్ 3 : మండలంలోని జంగాం, టింకపల్లి, కొహకగూడ, భీంజీగూడ, ఆశాపల్లి, జండగూడ, దుబ్బగూడ, అడ్డెసర, రాషిమెట్ట, దబొలి తదితర గ్రామాల్లోని పంట పొల్లాలో వర్షపు నీరు చేరింది. పత్తి, మక్క, సొయాబీన్ పంటలు ఎర్రబారుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పానాపటార్, లెండిగూడ, లొద్దిగూడ, కిషన్‌నాయక్‌తండా, వాగులు ఉప్పొంగాయి.

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 3 : సిర్పూర్(టీ) మండలంలో పెన్‌గంగా ప్రవాహానికి మహారాష్ట్రతో పాటు, హుడ్కులీ, జక్కాపూర్, మాకిడి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో పెన్‌గంగా ఉప్పొంగింది. హుడ్కులీ లోలెవల్ వంతెన బ్యాక్‌వాటర్‌తో మునిగిపోయింది. వెంకట్రావ్‌పేట్ అంతర్రాష్ట్ర వంతెనపై నుంచి వరద పారడంతో రాకపోకలుని లిచిపోయాయి. ఉధృతి తగ్గకపోవడంతో రాకపోకలు తెరుచుకోలేదు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కమలాకర్ సూచించారు. పెన్‌గంగ పరీవాహక పారిగాం, టోంకిని, వెంకట్రావ్‌పేట్ గ్రామాల్లో మండల వ్యవసాయశాఖాధికారి మధులత ఆధ్వర్యంలో ఏఈవోలు పర్యటించారు. రైతుల నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు. ఏఈవోలు నేహ తబస్సుమ్, శోభారాణి, రవి కుమార్, విశాల్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జన్నారం, సెప్టెంబర్ 3 : జన్నారం మండలం కలమడుగు గ్రామంలో కల్లెడ భీమయ్యకు చెందిని పెంకుటిల్లు కూలిపోయింది. వంటసామగ్రి, నిత్యావసర వస్తువులు ధ్వంసమయ్యాయి. ప్రభుత్వం అర్థిక సాయం అందించాలని బాధితుడు కోరారు. పొనకల్ పంచాయతీ పరిధి బుడుగజంగాల కాలనీలో వరద బాధితులకు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కొట్కాక తిరుపతి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయికుమార్, మహ్మద్ ఎజాసోద్దిన్,చందు, యుతు సభ్యులు పాల్గొన్నారు.

జైపూర్, సెప్టెంబర్ 3 : జైపూర్ మండలం వేలాల, కిష్టాపూర్, పౌనూర్, శివ్వారం గ్రామాల్లో మంగళవారం మండల ప్రత్యేకాధికారి, జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. గోదావరి పరీవాహక బెజ్జాల, కుందారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివ్వారం లోతట్టు ప్రాంతాలకు వరదనీరు చేరిన నేపథ్యంలో పర్యటిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీవో బాపు, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

జైనూర్ : టింకాపల్లిలో దెబ్బతిన్న పత్తి పంట

సిర్పూర్(టీ) : వెంకట్రావ్‌పేట్ అంతర్రాష్ట్ర వంతెన వద్ద పెన్‌గంగ ఉధృతి

జన్నారం : కలమడుగులో భారీ వర్షానికి కూలిన భీమయ్య ఇల్లు

జైపూర్ : వేలాల గోదావరి వద్ద అధికారులు

ఘనంగా బడుగ వేడుకలు

కాసిపేట/తాండూర్/దహెగాం/ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/సిర్పూర్(యు)/రెబ్బెన/వేమనపల్లి/వాంకిడి/నెన్నెల, సెప్టెంబర్ 3 : పొలాల అమావాస్య పండుగ సందర్భంగా జిల్లాలో మంగళవారం బడుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమావాస్య మరుసటి రోజున ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. కాగా, ఎడ్ల పండుగ రోజు మట్టి ఎడ్ల ప్రతిమలను పూజించారు. మంగళవారం సమీప వాగులు, చెరువుల వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి, నిమజ్జనం చేశారు. కాసిపేట మండలంలోని రేగులగూడ ఆదివాసీ గిరిజన గ్రామంలో ఎడ్లను అందంగా అలంకరించి, హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. వెదురుతో తయారు చేసిన కట్టెను ఊరి బయట అమ్మవారి ప్రదేశానికి తీసుకెళ్లారు. నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పటేల్ కుర్సెంగ సోనేరావు, గ్రామ పెద్దలు కొడప కాంతారావు, కుర్సెంగ వసంతరావు, కుర్సెంగ జైవంత్ రావు, తొడసం లక్ష్మణ్, గేడం వాసుదేవ్, సిడాం చంద్రకుమార్, గోవింద్, ప్రవీణ్, వంశీ కృష్ణ, రాము, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తాటిగూడలో గ్రామ పొలిమేరల్లో దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. పటేల్ మడావి శేఖర్, మడావి వెంకటేశ్, వెలాది అర్జు, మడావి గోపాల్, సిడాం కమలాకర్, మడావి రాజేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు. దహెగాం మండలం ఒడ్డుగూడలో చిన్నారులు పోచమ్మకు జలాభిషేకం నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలం రాజురాలో ఎడ్ల ప్రతిమలను డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు పెద్దవాగు వద్దకు తీసుకెళ్లారు. నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వారి నృత్యాలు ఆకట్టుకున్నాయి. సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో మరగాళ్లను ఊరి పొలిమేరలో గల శివ మర్ర వద్దకు తీసుకెళ్లారు. అక్కడే వదిలేశారు. సహపంక్తి భోజనం చేశారు. తాండూర్ మండలంలో నేతకాని కుల పెద్దల ఆధ్వర్యంలో.., అలాగే రెబ్బెన, వేమనపల్లి, వాంకిడి, నెన్నెల మండలాల్లో వేడుకలు నిర్వహించారు.

కాసిపేట : తాటిగూడలో నిర్వహించిన వేడుకల్లో ఆదివాసీ గిరిజనులు

తాండూర్ : కొమ్ముగూడెంలో మట్టి ఎడ్ల ప్రతిమలను ఊరేగిస్తున్న నేతకాని కులస్తులు

దహెగాంలో వంపుడు వేడుకలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

సిర్పూర్(యు) : మరగాళ్లను వదిలేందుకు వెళ్తున్న గిరిజనులు

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి : సీపీ

మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 3: గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, లేదంటే పీడీయాక్ట్ తప్పదని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణం చున్నంబట్టివాడ లోని ఆనంద నిలయం ఆశ్రమంలో గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులకు, గంజాయికి అలవాటైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. వారితో ఆనంద నిలయంలో చెట్లు నాటించి, ఆశ్రమం ను పరిశుభ్రం గా ఉండేలా వారితో శ్రమదానం చేయించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజులతో కలిసి సీపీ మాట్లాడుతూ మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా, అమ్మకాలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆనంద నిలయంలోని అనాథ పిల్లలకు, వృద్ధులకు పండ్లు, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మంచిర్యాల జోన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 3 : అంగన్‌వాడీలో చిన్నారులు, బాలింతలు, కిషోర ఆలికలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూపర్‌వైజర్ మమత అన్నారు. మండలంలోని గుల్లకోట ప్రభుత్వ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషన్ మహా కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం రవికాంత్‌రావు, కార్యదర్శి సురేశ్, అంగన్‌వాడీ టీచర్లు లత, ప్రేమ తదితరులు ఉన్నారు.

బెల్లంపల్లి, సెప్టెంబర్ 3 : బెల్లంపల్లి పట్టణంలోని 11వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో స్వరూప ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాస రావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తాండూర్, సెప్టెంబర్ 3 : మండలంలోని మాదారం, తాండూర్ సెక్టార్లలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాస సంబురాలు ప్రారంభమైనట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత తెలిపారు. పిల్లల ఆరోగ్యంపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. బాలామృతం, ఎగ్స్ అందించారు. అంగన్‌వాడీ టీచర్ మాసాడి పూలవతి, ఆయా మాసాడి శాంత, తల్లులు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

జన్నారం, సెప్టెంబర్ 3 : పొనకల్–3 అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వేజర్ రమాదేవి పర్యవేక్షణలో ర్యాలీ తీశారు. ఎంపీడీవో శశికళ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, తోకల సరస్పతి, కార్యదర్శి రాహుల్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

వేమనపల్లి, సెప్టెంబర్ 3 : కల్లెంపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పర్యటించారు. పారిశుధ్య పనులు నిర్వహించారు. నూతన జీపీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించి, తగు సూచనలు చేశారు. నీల్వాయిలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేమనపల్లి పీహెచ్‌సీని సందర్శించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో దేవేందర్, కార్యదర్శి ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి

వాంకిడి, సెప్టెంబర్ 3 : గ్రామాల్లో 30 నుంచి 40 ఏళ్ల నుంచి సాగు చేస్తున్న భూములు నిరుపేద దళిత రైతులకు చెందేలా చూడాలని కోరుతూ మండల నాయకులు మంగళశారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌కు వినతి పత్రం అందించారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు పలు సమస్యలను వివరించారు. దళిత గ్రామాల్లో అంబేద్కర్ లైబ్రరీ భవనాలు నిర్మించాలని కోరారు. సరాండి, ఖమాన, కనార్గం, వాంకిడిలో అంబేద్కర్ భవనాలు మంజూరైన నాలుగేళ్లైనా నిధులు మంజూరుకాలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్సీ, ఎస్టీ, భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కార్, రెగుంట కేశవరావు, అంబేద్కర్ సంఘం నాయకుడు శ్యాంరావ్, బంజారా సంఘం నాయకుడు గోపాల్ నాయక్, గంగుబాయి, అర్జు మాస్టర్, సిద్ధార్థ, రామబాయి, విలాస్, సందీప్, మారుతి, ప్రదీప్, మహేశ్, గంగుబాయి తదితరులున్నారు.

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 3 : జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ కోరారు. ఈ మేరకు జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌కు వినతి పత్రం అందజేశారు.

వర్క్‌షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 3 : శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు వర్క్‌షాప్‌ను సందర్శించారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్‌రెడ్డి, నాయకులు అశోక్, దుర్గం లక్ష్మణ్, ఆరెల్లి రమేశ్, చెవుల శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే-7 మైనింగ్ స్టాఫ్ కమిటీ

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 3 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే–7గని మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం గనిపై ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కుమారస్వామి, అసిస్టెంట్ కార్యదర్శిగా పవన్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా రంజిత్, ఏ, బీ, సీ, డీ రిలే ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాజేశం, విజయ్‌కిరణ్, ప్రశాంత్, రామస్వామి ఎన్నికయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మైనింగ్ స్టాఫ్ హక్కులు, సమస్యలపై పోరాటాలు చేసేందుకు కమిటీని నియమించినట్లు తెలిపారు. జీఎం చర్చల ప్రతినిధి ఉప్పరి చంద్రశేఖర్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, గని పిట్ కార్యదర్శి బీర రవీందర్, బెల్లంపల్లి రీజియన్ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ అసిస్టెంట్ కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి మారపెల్లి బాబు, అడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించాలి

తాండూర్, సెప్టెంబర్ 3 : ఇసుక ఆన్‌లైన్ బుకింగ్‌ను వెంటనే ప్రారంభించాలని భవన నిర్మాణ సంఘం తాండూర్ మండల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్ఐ అంజన్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇసుక బుకింగ్ నిలిచిపోవడంతో మండలంలో దాదాపు వెయ్యి మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పూదరి మల్లేశ్, వీ శ్రీనివాస్, కే భీమన్న, ఎండీ జాఫర్, కే తిరుపతి, పుప్పాల తిరుపతి, సాలిగామ పోశం, కిరిసింగే తిరుపతి పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరాలపై దాడి.. 12 మందిపై కేసు

చింతలమానేపల్లి, సెప్టెంబర్ 3 : మండలంలోని కర్జెల్లి, బాలాజీ అనుకోడ గ్రామాల్లో కోడి పందేల స్థావరాలపై ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. 12 మందిపై కేసు నమోదు చేసినట్లు, వీర